 

శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థమహా స్వామి,
శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి వారల మరియు
శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి,
శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామి వారల దివ్యాశీస్సులతో...

 



కీ॥శే॥ బ్ర॥శ్రీ మరుమాముల శ్రీ రామ సిద్ధాంతి గారి స్మృత్యర్థం

తెలంగాణ విద్వత్సభ ఆమోదిత **దర్శనమ్** వారి

## శ్రీ విళంబి నామ సంవత్సర సూర్యసిద్ధాంత

# గంటల పంచాంగము

2018



2019



పంచాంగ కర్త : **బ్రహ్మశ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి**

జ్యోతిర్మయమహాపీఠము

విశ్వంవిహార్, మేడిపల్లి (ఉప్పల్) హైదరాబాద్

ఫోన్ : 98495 67669, 9440350868

ప్రచురణ : **దర్శనమ్** ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక



ఇ.నెం.29-105/4/1, శ్రీ రామ సిద్ధాంతి భవనము, న్యూవిద్యానగర్,
నేరేడ్‌మెట్, సికింద్రాబాద్ - 56. ఫోన్, ఫ్యాక్స్: 9441015469
e-mail: editordarshanam@gmail.com, d_darshanam@yahoo.co.in

© Copy Rights

# శ్రీ విళంబి నామ సంవత్సర ఫలితాంశము

**శ్లో॥ విషమస్థం జగత్సర్వం వివిధోపద్రవైర్యుతం ।**

**చోరక్లేశ ప్రపీడ్యంతే విలంబే చ సురేశ్వరి ॥**

శ్రీ విళంబి సంవత్సరములో ప్రపంచ పరిస్థితులు విషమంగా మారుతాయి. అనేక రకాల ఉపద్రవాలుంటాయి. పంటలు సామాన్యంగా పండుతాయి. చోరబాధ ఎక్కువవుతుంది. రోగబాధలుంటాయి. వర్షాలు తక్కువగా కురుస్తాయి. ప్రజలు అన్నివిధాల నష్టపోతారు. ఉద్యోగజీవనానికై ప్రజలు దేశవిదేశాలకు వెళ్తారు. దుర్భిక్షబాధలుంటాయి. ధాన్యాదుల ధరలు తగ్గుతాయి. పాలకులు పరస్పరం పోట్లాడుకుంటారు. ప్రజాసౌఖ్యం తక్కువగా వుంటుంది.

శ్రీ విళంబి సంవత్సరాధిపతి రవి. చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసాలందు ధాన్యాదుల ధరలు సరసంగా వుంటాయి. ఆషాఢంలో స్వల్ప వర్షాలుంటాయి. శ్రావణ, భాద్రపద మాసాల్లో వర్షాలు బాగా కురుస్తాయి. ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయి. పశ్చిమ ప్రాంతంలో సుభిక్షంగా వుంటింది. పాలకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తారు. తూర్పు ప్రాంతమందు ఆహారధాన్యాల కొరత ఏర్పడుతుంది. ధరలు పెరుగుతాయి. దక్షిణ ప్రాంతంలో రాజకీయమార్పులు, ప్రజాందోళనలు, విరోధాలధికమవుతాయి. ఆశ్వీజంలో ధాన్యాదుల ధరలు నిలకడగా వుంటాయి. రోగబాధలు పెరుగుతాయి. అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. కార్తికం నుండి ఫాల్గుణం వరకు ఆహారపదార్థాలు, ధాన్యాదుల ధరలు పెరుగుటవల్ల ప్రజలు ఇబ్బందులనెదుర్కొంటారు.

ఈ సంవత్సరం జ్యేష్ఠ మాసం అధికమాసం. వాస్తుకర్తరి వైశాఖ బహుళ చవితి శుక్రవారం మే 4 నుండి అధిక జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ మంగళవారం మే 29 వరకు, అగ్నికర్తరి వైశాఖ బహుళ ఏకాదశి శుక్రవారం మే 11 నుండి అధిక జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి శుక్రవారం మే 25 వరకు. ఈ సంవత్సరము ఆషాఢ శుద్ధ పూర్ణిమ శుక్రవారం జూలై 27 న చంద్రగ్రహణం. ఆశ్వీజ శుద్ధ ద్వాదశి ఆదివారం అక్టోబర్ 21 నుండి బహుళ సప్తమి బుధవారం 31 వరకు శుక్రమూఢమ. కార్తిక శుద్ధ పంచమి సోమవారం నవంబర్ 12 నుండి మార్గశిర శుద్ధ తదియ సోమవారం డిశంబర్ 10 వరకు గురుమూఢమలున్నాయి.

ఆశ్వీజ శుద్ధ చవితి శుక్రవారం అక్టోబర్ 12 నుండి 23 వరకు సా॥త్రి॥తీ॥స॥ శ్రీ భీమరథీ నది పుష్కరాలు (భీమశంకర్, పండరీపూర్, గానుగాపూర్). మరియు ఫాల్గుణ బహుళ దశమి శనివారం 30 మార్చి 2019 నుండి 10 ఏప్రిల్ వరకు సా॥త్రి॥తీ॥స॥ శ్రీ బ్రహ్మపుత్రా నది పుష్కరాలు (అసోం. రాజస్థాన్).

శ్రీ సిద్ధ కుంజికా సహిత మహాకాల విశ్వరూప దివ్యానుగ్రహముతో సుగుణవంతులైన ప్రజలందరూ సుఖించెదరుగాక!

॥ సర్వే సృజనాః సుఖినోభవంతు ॥

# మకర సంక్రాంతి నిర్ణయ ఫలము

శ్రీ విళంబి సంవత్సరం పుష్య శుద్ధ అష్టమి అశ్వని నక్షత్రం సిద్ధయోగము బాలవకరణమునందు అనగా తేది: 14-01-2019, సోమవారం రా॥ 12.50 ని.లకు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించును.



**శ్లో॥ త్రిశిరం ద్విముఖంచైవ చతుర్వక్త్రం త్రినేత్రకం।**
**అష్ట కర్ణం రక్త దంతం లంబబ్రూ దీర్ఘనాశికం॥**
**అష్టబాహుం ద్విపాదంచ వికృతం కృష్ణవర్ణకమ్।**
**ఏవంరూపంచ విజ్ఞేయం సంక్రాంతేః పురుషస్యతు॥**

సంక్రాంతి పురుషుడు మూడు శిరస్సులు, రెండు ముఖములు, నాలుగు నాలికలు, మూడు నేత్రములు, ఎనిమిది చెవులు, ఎర్రని దంతములు, రెండు పాదములు, ఎనిమిది చేతులు, పొడవైన ముక్కు, వికృతమైన నల్లటి కాంతిగలవాడై ధ్వాంత నామధేయుడై పులివాహనంపై కూర్చొని యుండును.

సోమవారమైనందున ధ్వాంత నామధేయుడై యుండును. వ్యాపారులందరకు నష్టము కలుగచేయును. చందన స్నానం వలన సుభిక్షముగా ఉండును. రక్తవస్త్ర మైనందున రోగదాయకంగా వుండును. చందన గంధలేపనం వలన బ్రాహ్మణులకు అరిష్టము ఏర్పడును. జాజీ పుష్పమైనందున శుభములు చేకూరును. ముత్యము ధరించి నందున సంతోషము కలిగించును. వెండి పాత్ర భోజనం వల్ల పాడి పంటలు సమృద్ధిగా వుండును. పాయస భోజనంవల్ల పశువులు నశించును. అరటిపండువల్ల ఫలనాశనము కలుగును. భిండివాలమువల్ల ఆకలిబాధలు, రోగబాధలు, అగ్నిభయం కలుగును. రక్త ఛత్రము వల్ల పరస్పరం కలహించుకొందురు. పులి వాహనం వల్ల అరణ్య మృగములు నశించును. క్రోధ ముఖము వలన జన నష్టమగును. కూర్చొని యున్నందున ధరలు నిలకడగా వుండును. దక్షిణ దిశాగమనం వల్ల దక్షిణదేశవాసులకు ఇబ్బందులెదురగును.

**సూర్యుడు కర్కాటరాశి ప్రవేశము నుండి మకరరాశి ప్రవేశము వరకు దక్షిణాయనము గాను, మకరరాశి ప్రవేశము నుండి కర్కాటకరాశి ప్రవేశము వరకు ఉత్తరాయణము గాను నిర్ణయించబడినది.**

**మకర సంక్రమణ పర్వకాలము ప్రవేశసమయము నుండి సుమారు 8 గంటల వరకు ఉండును. ఈ పర్వకాలములో చేయు జపము, దానము, హోమము మొదలగువాని ఫలితములు విశేషముగా లభించును.**

# నక్షత్ర జీవిత ఫలితాలు

**అశ్విని (చూ,చే,చో,ల)** పురుష : జీవితములో మీరు అనేక విధములైన సమస్యలను ఎదుర్కొనవలసి ఉంటుంది. ధన వ్యయము చేయుటలో మీరు సహజముగా జాగ్రత్తపరులు. కాని కొన్ని సమయములలో ఖర్చు అంచనాలకు మించుట వలన మిగిలే సంపద మీరు అనుకున్న దానికంటే తక్కువ కావచ్చు. మీరు బాగుగా ఆలోచించి ఒక నిర్ణయమునకు వస్తారు. ఆ విధముగా నిర్ణయించిన పిమ్మట మీ భార్యకైనా ఆ నిర్ణయము మార్చుట కష్టము. మీరు ఇతరుల నుండి సహాయము పొందినను, మీ పురోభివృద్ధి అంతయు మీ స్వయంకృషి వల్లనే కలుగుతుంది. ఈ పురోభివృద్ధికి బంధువుల నుండి ఆటంకము కలిగినా మీరు ఆశ్చర్యపోనక్కర్లేదు. భగవంతుని యందు దృఢ నమ్మకము, విచక్షణ, విజ్ఞానము, జ్ఞాపకశక్తి, బుద్ధికుశలత మీకు ఉంటుంది. అన్ని వస్తువులను క్రమముగా, శుభ్రముగా ఉంచవలెనని మీకు చాలా పట్టుదల. మీ ఆచరణ, వ్యవహారములు అంతకన్నా తేటతెల్లముగా ఉంటాయి. మీ బాధ్యతల విషయమున చాలా పట్టుదలతో ఉటారు. కొన్ని చిన్న చిన్న విషయములు తప్పించి మీ భార్యతో జీవితము సుఖముగా ఉంటుంది. మీరు పిల్లలతో సుఖమును అనుభవించెదరు. మీరు దృఢ మనస్కులు. అయిననూ, మాటలలో సౌమ్యత కనపరచుదురు. మీరు ఇతరుల బాగోగులను చూచెదరని అదృష్టవంతులని చెప్పుకుందురు. మీరు పరిపాలనాదక్షులు. కానిసహనము తక్కువగుటచే బాల్యము నుండి అవసరము లేని మనోవ్యథలు కోరి తెచ్చుకొందురు. హృదయము,మూత్రమునకు సంబంధించిన వ్యాధులనుండి జాగ్రత్తగా ఉండుట మంచిది.

స్త్రీ : నగలు, బట్టలు అలంకరణలన్న మీకు ప్రత్యేకమైన ఆసక్తి. మీ మంచి పద్ధతులు, నడవడిక తీరు ద్వారా ఎక్కువమందిని ఆకర్షింతురు. మీ ముఖములో మృదుత్వము, స్త్రీత్వము ప్రతిఫలిస్తుంది. మీరు తెలివైన వారుగా, సుందరమైన వారుగా, ధైర్యస్థులుగా అందరిచేత ప్రేమించబడుదురు. మీరు ఏ విషయమునైనను నిశితముగా అర్థము చేసుకొను సామర్థ్యము గలదు.కానీ పెరిగి పెద్దయిన తరువాత కూడా ఏదో ఒక కారణముచేత మనోవేదన ఉంటుంది. మీరు దృఢమైన మనస్సు గలవారు గాన మీ ఉద్రేకములను స్వాధీనములో ఉంచుకొంటారు. ఒక్కసారి నిర్ణయించుకున్న పిమ్మట మీ మనస్సులోని నిర్ణయములను మార్చుట కష్టము. అట్లని మీరు తప్పుగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darshanam+Vari+Sri+Vilambi+Nama+Samvatsara+Surya+Siddhanta+Gantala+Panchangamu+2018+2019**

* * *